సాక్షి చిత్తూరు

శుక్రవారం । 26 । జూలై । 2024



ప్రతి 'కుప్పం' అర్జీకి పరిష్కారం

ఇటీవల సీఎం చంద్రబాబునాయుడు వచ్చినప్పుడు ప్రజలు అందజేసిన ప్రతి అర్జీని పరిష్కరించాలని డీఆర్‌ఓ ఆదేశించారు. - 8లో



అక్రమ ఆస్పత్రులకు ఆపరేషన్

అనుమతులు, గుర్తింపు లేకుండా నిర్వహిస్తున్న ఆస్పత్రులపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు కొరడా ఝుళిపించారు. - 8లో



మళ్లీ తగ్గిన టమాట ధరలు

నెల రోజులుగా ఆశాజనకంగా ఉన్న టమాట ధరలు ఒక్కసారిగా తగ్గుముఖం పట్టడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. - 8లో

న్యూస్‌రీల్

వరసిద్ధుని హుండీ ఆదాయం లెక్కింపు



హుండీ ఆదాయం లెక్కిస్తున్న ఆలయ అధికారులు, సిబ్బంది

కాణిపాకం: కాణిపాకంలోని శ్రీ వరసిద్ధి వినాయకస్వామి ఆలయ హుండీ ఆదాయాన్ని గురువారం లెక్కించారు. హుండీ ద్వారా 1,24,41,336 రూపాయల ఆదాయం లభించిందని ఆలయ ఈఓ వెంకటేశు చెప్పారు. అలాగే భక్తులు బంగారం 24 గ్రాములు, వెండి 440 గ్రాములు సమర్పించారు. ఇక, గో సంరక్షణ హుండీ నుంచి రూ.9,448, నిత్యాన్నదానం హుండీ నుంచి రూ.30,629, విదేశీ కరెన్సీ పరంగా అమెరికన్ డాలర్లు 1,256, యూఏఈ దిర్హామ్ 20, మలేషియా రింగిట్ 6 , ఆస్ట్రేలియా డాలర్లు 20, సింగపూర్ డాలర్లు 4, కెనడా డాలర్లు 25 వీటితోపాటు 15 యూరోలు, 10 పౌండ్స్ వచ్చినట్లు ఆలయ ఈఓ వివరించారు. కార్యక్రమంలో ఏఈఓలు రవీంద్రబాబు, విద్యాసాగర్‌రెడ్డి, హరిమాధవరెడ్డి, పర్యవేక్షకులు కోదండపాణి, శ్రీధర్‌బాబు, మల్లికార్జున, సిబ్బంది పాల్గొన్నారు.

31న స్పాట్ అడ్మిషన్లు

కుప్పంరూరల్: ఈ నెల 31న పాలిటెక్నిక్ కోర్సుల్లో ప్రవేశానికి స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నామని కుప్పం కళాశాల ప్రిన్సిపల్, ఉమ్మడి జిల్లా పాలిసెట్ కన్వీనర్ డాక్టర్ ఎం. జగన్నాథరావు గురువారం తెలిపారు. ఇప్పటికే పాలిసెట్–2024 కన్వీనర్ కోటాలో రెండు పర్యాయాలు అడ్మిషన్ల ప్రక్రియ పూర్తి చేశామని, ప్రస్తుతం మిగిలిన సీట్ల భర్తీకి స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కోర్సుల్లో ప్రవేశానికి ఆసక్తి కలిగిన విద్యార్థులు టెన్త్ పాసై ఉండాలని, పాలిసెట్ రాసినవారు, రాయని వారు కూడా అర్హులని, 30వ తేదీ లోపు కళాశాలలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఎంపికైన విద్యార్థులు 31న ఒరిజినల్ సర్టిఫికెట్లు, రెండు సెట్ల జెరాక్సులతో హాజరై ప్రవేశ రుసుం, ప్రాసెసింగ్ ఫీజులు చెల్లించాల్సి ఉంటుందని చెప్పారు.

డీఐఓగా హనుమంతరావు

చిత్తూరు రూరల్ (కాణిపాకం): చిత్తూరు నగరంలోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో గురువారం డీఐఓ(జిల్లా వ్యాధినిరోధక టీకాల అధికారి)గా హనుమంతరావు బాధ్యతలు స్వీకరించారు. తిరుపతి జిల్లాలో పనిచేస్తూ బదిలీపై ఆయన చిత్తూరుకు వచ్చారు.

శ్రీవారి దర్శనానికి 10 గంటలు

తిరుమల: తిరుమలలో భక్తుల రద్దీ అధికంగా ఉంది. క్యూకాంప్లెక్స్‌లో 17 కంపార్ట్‌మెంట్లు నిండాయి. బుధవారం అర్ధరాత్రి వరకు 73,023 మంది స్వామివారిని దర్శించుకోగా 26,942 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. కానుకల రూపంలో హుండీలో రూ.3.98 కోట్లు సమర్పించారు. టైంస్లాట్ టోక్కెట్లు కలిగిన భక్తులకు సకాలంలోనే, దర్శన టోక్కెట్లు లేని భక్తులకు 10 గంటల్లో దర్శనమవుతోంది.

నవ ఆవిష్కరణలకు వేళాయె!

సమాజానికి ఉపయోగపడే పౌరులుగా, ఆవిష్కర్తలుగా బాలలు తమ సత్తా చాటాలని కేంద్ర సంస్థలు ఆశిస్తున్నాయి. ఈ దిశగా వారిలో అంతర్గతంగా దాగి ఉన్న ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడానికి పోటీ పరీక్షలు నిర్వహించేందుకు పూనుకున్నాయి. ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి నగదు ప్రోత్సాహక బహుమతులు అందజేయనున్నాయి.



విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాల్సిన వెబ్‌సైట్ చిత్రం

- ప్రతిభాన్వేషణకు కేంద్ర సంస్థల పోటీలు
- 'విద్యార్థి విజ్ఞాన్ మంథన్'కు దరఖాస్తులు
- విద్యార్థులకు అవగాహన కల్పించాలని అధికారుల ఆదేశం

చిత్తూరు కలెక్టరేట్ : విద్యార్థుల్లో నిబిడీకృతమైన ఉన్న ప్రతిభను వెలికితీసి వారిని ఆవిష్కర్తలుగా మార్చే ప్రతిభాన్వేషణ పోటీలకు కేంద్ర సంస్థలు శ్రీకారం చుట్టాయి. కేంద్ర ప్రభుత్వ సంస్థలైన కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ ట్రైనింగ్(ఎన్‌సీఈఆర్‌టీ), విజ్ఞాన్ ప్రసార్ (కేంద్ర ప్రభుత్వ శాస్త్ర, సాంకేతిక విభాగం), విజ్ఞాన భారతి (స్వదేశీ శాస్త్ర, సాంకేతిక ఉద్యమం) సంయుక్త నిర్వహణలో పోటీలు నిర్వహించనున్నారు. ఇందుకుగాను జిల్లా వ్యాప్తంగా అర్హులైన విద్యార్థులు 'విద్యార్థి విజ్ఞాన్ మంథన్'కు దరఖాస్తులు చేసుకోవాలని విద్యాశాఖ అధికారులు చెప్పారు. విద్యార్థి విజ్ఞాన్ మంథన్‌పై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని విద్యాశాఖ అధికారులు కింది స్థాయి అధికారులకు ఆదేశించారు.

ప్రాంతీయ భాషల్లో పరీక్ష

ప్రాంతీయ భాషల్లో పోటీ పరీక్ష నిర్వహించడం విద్యార్థులకు కలిసొచ్చే అంశం. గణితం, సామాన్యశాస్త్రం పాఠ్య పుస్తకాల నుంచి 50 శాతం అంశాలు, విజ్ఞానశాస్త్రంలో భారతదేశం కృషిపై 20 శాతం, లాజిక్ రీజినింగ్‌లో 10 శాతం, శాస్త్రవేత్తల జీవిత చరిత్రకు 20 శాతం బహుళ ఐచ్ఛిక ప్రశ్నలు ఇస్తారు. ఇంటి నుంచే స్మార్ట్ ఫోన్, ట్యాబ్, డెస్క్‌టాప్, ల్యాప్‌టాప్‌ల ద్వారా పరీక్షలో పాల్గొనవచ్చు. ఇంగ్లిష్, హిందీ, ఇతర తొమ్మిది ప్రధాన ప్రాంతీయ భాషల్లో పరీక్ష నిర్వహిస్తారు.

ఎవరు అర్హులంటే..!

జిల్లాలో 6వ తరగతి నుంచి ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొనేందుకు అర్హులు. ఆన్‌లైన్ విధానంలో ఓపెన్ బుక్ పద్ధతిలో విద్యార్థులు ఇంటి నుంచే ఈ పోటీ పరీక్షల్లో పాల్గొనవచ్చు.

నమోదు ఇలా..

2024–25 విద్యా సంవత్సరంలో ప్రతిభాన్వేషణ పరీక్షలో పాల్గొనేందుకు ఆసక్తి ఉన్న విద్యార్థులు డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.వీవీఎం.ఓఆర్జీ.ఇన్ వెబ్‌సైట్‌లో దరఖాస్తులు చేసుకోవాల్సి ఉంది. విద్యార్థి విజ్ఞాన్ మంథన్(వీవీఎం) పోటీ పరీక్ష పాఠశాల, రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో నిర్వహిస్తారు.

ప్రతిభ చాటితే నగదు ప్రోత్సాహకాలు

ఈ పోటీ పరీక్షల్లో ప్రతిభ చాటి జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీ పరీక్షల్లో పాల్గొనే వారికి ధ్రువపత్రంతో పాటు జ్ఞాపికలను అందజేస్తారు. ప్రతిభ చాటిన ముగ్గురిని ఎంపిక చేసి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులుగా రూ.5వేలు, రూ.3వేలు, రూ.2 వేలు నగదు బహుమతి అందజేస్తారు. జాతీయ స్థాయిలో అయితే తొలి మూడు స్థానాల్లో విజేతలకు రూ.25 వేలు, రూ.15 వేలు, రూ.10 వేలు అందజేస్తారు.

పరీక్ష వివరాలు

మోడల్ పరీక్ష సెప్టెంబర్ 1	దరఖాస్తులకు ఆఖరు తేదీ సెప్టెంబర్ 15
ప్రధాన పరీక్ష అక్టోబర్ 23,27	ఫలితాలు విడుదల నవంబర్ 15
రాష్ట్ర స్థాయి పరీక్ష డిసెంబర్ 8,15,22 తేదీల్లో	
జాతీయ స్థాయి పరీక్ష 2025 మే 17,18 తేదీల్లో	

విద్యార్థులను ప్రోత్సహించాలి



"విద్యార్థి విజ్ఞాన్ మంథన్ ప్రతిభాన్వేషణ పోటీలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో చదివే విద్యార్థులు పాల్గొనేలా ప్రోత్సహించాలని ఆదేశించాం. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసి, నూతన ఆవిష్కరణల దిశగా ప్రోత్సహించేందుకు ఈ పోటీలు దోహదం చేస్తాయి. – దేవరాజులు, డీఈఓ, చిత్తూరు

ఇసుక తోడేళ్లు!

వావిల్‌తోటలో 'పచ్చ'తోడేళ్లు ఇసుకను తోడేస్తున్నాయి. అధికారం అడ్డు పెట్టుకుని అందినకాడికి తవ్వేస్తున్నాయి. పగలు, రాత్రీ అనే తేడా లేకుండా తెల్ల బంగారాన్ని దర్జాగా టిప్పర్లతో తిరుపతి, బెంగుళూరుకు రవాణా చేసి జేబులు నింపుకుంటున్నాయి. అధికారులకు ఇది తెలిసినా చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలొస్తున్నాయి.



ట్రాక్టర్‌లో తరలిస్తున్న ఇసుక

- వావిల్‌తోట వంకలో టీడీపీ నాయకుల అక్రమ తవ్వకాలు
- జోరుగా తరలింపు
- టిప్పర్లతో తిరుపతి, బెంగళూరుకు రవాణా
- పట్టించుకోని అధికారులు

చిత్తూరు టాస్క్‌ఫోర్స్: అధికారంలోకి వస్తే ఇసుక ఉచితం అని తెలుగుదేశం అధినేత చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీని కూటమి నేతలు తమకు అన్వయించుకున్నారు. ఇది తమకు ఆదాయ వనరుగా ఫిక్స్ అయ్యారు. అడ్డగోలుగా ఇసుక తవ్వకాలతో జేబులు నింపుకోవడమే లక్ష్యంగా పూతలపట్టు మండలంలోని వనరులపై కన్నేశారు. ప్రధానంగా ఇసుక ఉన్న వంకలు, చెరువులను అప్పనంగా దోచుకునేందుకు పసుపు సిగ్నల్ వేసుకున్నారు. ఎన్నికల ఫలితాలు వెలువడిన మరుసటి రోజు నుంచి తెలుగు తమ్ముళ్లు ఇసుక బకాసురులయ్యారు. ఆవురావురుమంటూ ఇసుకను ఆరగిస్తున్నారు. రేయింబవళ్లు ఇసుకను జోరుగా అక్రమ రవాణా చేస్తున్నారు. ప్రధానంగా వావిల్‌తోట పంచాయతీ ఒంటిల్లు సమీపంలోని వంకను కొల్లగొడుస్తున్నారు. జేసీబీల సాయంతో లారీల్లో ఇసుక నింపి, పైన టార్పాలిన్ పట్ట కట్టి, బెంగళూరుకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. అక్కడ టన్ను ఇసుకను రూ.లక్షకు పైగా అమ్ముకుంటున్నారు. ఇక వంక పక్కన ఉన్న పొలాల్లో భారీ మొత్తంలో ఇసుకను డంప్ చేస్తున్నారు. ఇలా ప్రతి రోజూ 6 లారీలు, 10 పైచిలుకు ట్రాక్టర్లతో ఇసుకను తరలిస్తున్నారు. ఒంటిల్లు వంకతో పాటు వేపనపల్లె చెరువులో కూడా పచ్చతోడేళ్లు విజృంభిస్తున్నాయి. టన్నుల కొద్దీ ఇసుకను అమ్మకానికి పెడుతున్నాయి!

స్థానికులకు బెదిరింపులు

ఒంటిల్లు మార్గంలో ఇసుక అక్రమ రవాణాపై స్థానికులు నిలదీస్తే వారిని బెదిరిస్తున్నట్లు తెలిసింది. ఇసుకను తోడేస్తున్నట్టు సమాచారం ఎవరికైనా చేరవేస్తే అంతు చూస్తామని హెచ్చరించినట్టు కూడా స్థానికుల ద్వారా తెలిసింది. అయినసూ ధైర్యం చేసి ఇసుక తోడేళ్ల దందాను అధికారుల దృష్టికి తీసుకెళ్తే.. అధికారులు దీనిపై నోరు విప్పకుండా నాయకులు చెప్పినట్లు నడచుకుంటున్నట్టు సమాచారం.

అధికారులకు 'మామూలే'

ఇసుక దందా అంతా టీడీపీ నేతల కనుసన్నల్లోనే సాగుతోంది. తమ అనుచరులకు చెందిన లారీలు, ట్రాక్టర్లలో ఇసుకను తరలిస్తున్నారు. ఎక్కువ మొత్తం డబ్బు ఇస్తే ఎక్కువ ఇసుక లోడ్ చేస్తున్నారు. ఈ దందా యథేచ్ఛగా సాగుతున్నా సెబ్, స్థానిక పోలీసులు, రవాణా అధికారులు మామూళ్ల మత్తులో జోగుతూ పట్టించుకోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి.



బెంగళూరుకు వెళ్తున్న ఇసుక లారీ

సృజనాత్మకత వెలికితీతకే 'శిక్షా సప్తాహ్'



అరగొండ బాలుర హైస్కూల్‌లో మాట్లాడుతున్న డీఈఓ దేవరాజులు

- డీఈఓ దేవరాజులు

తవణంపల్లె: విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీయడానికే శిక్షా సప్తాహ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డీఈఓ దేవరాజులు తెలిపారు. గురువారం మండలంలోని అరగొండ బాలుర, బాలికల హైస్కూల్, అపోలో ఈషా పాఠశాలలను ఆయన తనిఖీ చేశారు. అరగొండ బాలుర ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థుల విద్యా సామర్థ్యాలను పరిశీలించారు. పలు పాఠ్యాంశాలపై ప్రశ్నలు సంధించి సమాధానాలు రాబట్టారు. ఉపాధ్యాయులతో మాట్లాడారు. అనంతరం బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించారు. శిక్షా సప్తాహ్‌లో భాగంగా నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు. ప్రతిభ చాటిన విద్యార్థులను అభినందించారు. తర్వాత అరగొండ సమీపంలోని అపోలో ఈషా పాఠశాలలోని రికార్డులను తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి యు డైస్ త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంఈఓలు హేమలత, త్యాగరాజులరెడ్డి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విషజ్వరాలపై అప్రమత్తం

గుడిపాల: గ్రామాల్లో ప్రజలు మలేరియా, డెంగీ, విషజ్వరాల బారిన పడకుండా చర్యలు చర్యలు తీసుకోవాలని జిల్లా పారా మెడికల్ ఆఫీసర్ జాన్ అన్నారు. గురువారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏఎన్‌ఎంలు, ఆశావర్కర్లు, ఎంఎల్‌హెచ్‌పీఎస్‌లకు సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు. ప్రతి గ్రామాన్ని వైద్య సిబ్బంది సందర్శించి, విష జ్వరాలపై అవగాహన కల్పించాలన్నారు. దోమలబారిన పడకుండా దోమ తెర వాడాలని, వేపాకు పొగను వేసుకునే చూడాలన్నా రు. అలాగే ప్రతి శుక్రవారం డ్రైడే తప్పని సరిగా పాటించాలన్నారు. అనంతరం చుక్కావారిపల్లెలో పర్యటించారు. ఇళ్ల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని గ్రామస్తులను కోరారు. కార్యక్రమంలో డాక్టర్ సంధ్య, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జాన్

మళ్లీ గజదాడులు



ఏనుగులు ధ్వంసం చేసిన ఫెన్సింగ్

ఐరాల: పంటలపై ఏనుగులు మరోసారి దాడి చేసి నష్టం కలిగించాయి. గురువారం వేకువజామున మూడు ఏనుగులు వినాయకపురం గ్రామానికి చెందిన పార్వతమ్మ, అమ్ములు, రామకృష్ణారెడ్డికి చెందిన మామిడితోటలో కొమ్మలను విరిచేశాయి. ఫెన్సింగ్‌ను ధ్వంసం చేశాయి. అలాగే అపోలో వారికి చెందిన ఉసిరి చెట్లను విరిచేసి, రాతికూసాలను కూలదోసాయి. సుమారు లక్ష రూపాయల వరకు నష్టం వాటిల్లిందని బాధితులు తెలిపారు. అటవీశాఖ అధికారులు ఏనుగులు రాకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

బషీర్ మరో సాహసయాత్ర

- పలమనేరు నుంచి నేపాల్, భూటాన్‌కు..
- ఎంవీఆర్ డిగ్రీ కళాశాల నుంచి సైకిల్ యాత్ర ప్రారంభం
- 'డ్రగ్స్‌కు నో చెప్పండి' నినాదంతో పయనం



నేపాల్‌కు సైకిల్ యాత్రను ప్రారంభిస్తున్న బషీర్

గంగవరం: ఒక లక్ష్యంతో సాహస యాత్ర ముగించిన పలమనేరుకు చెందిన బషీర్ రోజుల వ్యవధిలోనే మరోసారి సైకిల్ యాత్రకు శ్రీకారం చుట్టాడు. గురువారం మండలంలోని ఎంవీఆర్ డిగ్రీ కళాశాల నుంచి ఈ యాత్రను ప్రారంభించాడు. ఈ పర్యాయం నేపాల్, భూటాన్‌కు యాత్ర చేస్తున్నట్టు అతను చెప్పాడు. దాదాపు 2 నెలల కాలంలో 4వేల కిలోమీటర్ల దూరం యాత్ర చేయనున్నట్టు తెలిపారు. యాత్ర విజయవంతం కావాలని తమ పూర్వ విద్యార్థి అయిన బషీర్‌కు కళాశాల యాజమాన్యం అభినందించింది. గత నెల 12న మొదటిసారి 'సేవ్ ఎన్విరాన్‌మెంట్' నినాదంతో పలమనేరు నుంచి జమ్మూకశ్మీర్‌లోని లడఖ్‌కు సైకిల్ యాత్ర ప్రారంభించిన బషీర్ ఈ నెల 13న అక్కడికి చేరుకున్నాడు. లడఖ్‌కు చేరుకున్న బషీర్ విజయోత్సవ చిత్రాలను సోషల్ మీడియాలో పోస్టు చేయడంతో పలమనేరు బిడ్డ ఘన విజయం అంటూ అతడి గురించి గురించి ప్రజలు ఘనంగా చెప్పుకున్నారు. అలా తన మొదటి యాత్ర దిగ్విజయంగా ముగించుకుని తిరిగి పలమనేరుకు చేరుకున్నాడు. ఇతని సైకిల్ యాత్రకు సంబంధించి ఈ నెల 14న 'రామ్ స్ఫూర్తితో బషీర్' శీర్షికతో సాక్షి పత్రిక కథనం ప్రచురించింది. దీంతో అతను రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల దృష్టిలో పడ్డాడు. పలమనేరుకు చేరిన కొన్ని రోజులకే మళ్లీ యాత్రకు పూనుకున్నాడు. ఈ పర్యాయం 'సే నో టు డ్రగ్స్' అనే నినాదంతో బయలుదేరాడు. తొలుత తిరుమలకు వెళ్లి అక్కడ నుంచి శ్రీకాళహస్తి, నెల్లూరు మీదుగా మన రాష్ట్రం దాటి బిహార్, పశ్చిమ బెంగాల్ మీదుగా దేశ సరిహద్దులు దాటి నేపాల్‌కు చేరుకోనున్నట్టు తెలియజేశాడు.





క్లుప్తంగా

రూ.27 లక్షల విలువైన మద్యం ధ్వంసం



మద్యాన్ని ధ్వంసం చేయిస్తున్న పోలీసులు

చిత్తూరు అర్బన్: అక్రమ రవాణా కేసుల్లో స్వా. దీనం చేసుకున్న రూ.27 లక్షల విలువ చేసే కర్ణాటక మద్యం, సారా ప్యాకెట్లు, సారా క్యాన్లను చిత్తూరు పోలీసులు ధ్వంసం చేశారు. గురువారం యాదమరి మండలంలోని పెరుమాళ్లపల్లె వద్ద ఈ మద్యం బాటిళ్లు, సారా పాట్లాలు, క్యాన్లను రోడ్డురోలర్‌తో తొక్కించారు. ఈ మద్యాన్ని ఎక్కడా పంపిణీ చేయకుండా ధ్వంసం చేయాలని చిత్తూరు ఎస్పీ మణికంఠ ఆదేశించడంతో పోలీసులు చర్యలు తీసుకున్నారు. డీఎస్పీ రాజగోపాల్‌రెడ్డి సీఐ రవిశంకర్‌రెడ్డి తదితరులు పర్యవేక్షించారు. దూరం నుంచి చూసిన మద్యం ప్రియులు అయ్యో..అంతా నేలపాలవుతోందే.. అని నోరు తడుపుకున్నారు!

గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్య

పుత్తూరు: వడమాలపేట మండలంలోని అంజేరమ్మ ఆలయ సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్‌ఐ ధర్మారెడ్డి తెలిపారు. ఎస్‌ఐ కథనం ... సుమారు 60 నుంచి 65 ఏళ్ల కలిగిన వ్యక్తి చెట్టుకు ఉరి వేసుకుని బలవన్మరణం చెందాడు. మృతుడు గళ్ల నీలం రంగు లుంగీ ధరించి ఉన్నాడు. ఒంటిపై చొక్కా లేదు. సంఘటనా స్థలంలో మృతుడికి సంబంధించి వివరాలు లభించలేదు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని పుత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వడమాలపేట పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

'నా చేతుల్లోనే పెరిగాడు. నా చంకలోనే తిరిగాడు. నేను తిన్న కంచంలోనే తిన్నాడు. నేనే పెంచి పెద్దచేసి పెండ్లి కూడా చేశాను. నా కుటుంబానికి తమ్ముడే యముడవుతాడని ఊహించలేకపోయాను. ముక్కుపచ్చలారని ఇద్దరు ఆడబిడ్డలు బాబాయ్..! అంటూ ఆప్యాయంగా పిలుస్తున్నా వాడి మనసు కరగలేదు. కొడుకుకన్నా ఎక్కువగా చూసుకుంటున్న తల్లిలాంటి వదినమ్మనూ నమ్మలేదు. తన భార్యతో విడాకులు ఇప్పించలేదని పగ పెంచుకున్నాడు. నా భార్య, ఇద్దరు పిల్లలను గొంతుకోసి కడతేర్చాడు. ఆపై తానూ ఉరి వేసుకుని చనిపోయాడు. ఇంతకన్నా ఘోరం ఇంకొకటుందా..?. నా కుటుంబానికే ఇన్ని కష్టాలు పెట్టావా దేవుడా..! కొన్న కారు, కట్టుకుంటున్న ఇల్లు భార్యాపిల్లలకు చూపించకనే చంపేశాడు..' అంటూ దాసు గుండెలు బాదుకుంటూ రోదించడం పలువురినీ విచలితుల్ని చేసింది. అతన్ని ఓదార్చడం ఎవరి తరమూ కాలేదు. ఎంతో గౌరవంగా ఉన్న ఒకే కుటుంబంలో నలుగురి మృతదేహాల్ని చూసి గ్రామం మొత్తం కన్నీటి సంద్రమైంది. ఆ పల్లెను ఎక్కిళ్లు పెట్టేలా చేసింది. ఈ ఘటన ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా తీవ్ర విషాదాన్ని మిగిల్చింది.

పొదరిల్లు.. చెమర్చిన కళ్లు



భార్య, పిల్లలు, తమ్ముడి మృతదేహాల వద్ద గుండెలవిసేలా రోదిస్తున్న దాసు



మాటలకందని విషాదం

ఒకే కుటుంబంలో నలుగురు మృతిచెందగా.. ఆ నలుగురికీ ఒక్కరే తలకొరివి పెట్టడం పుట్టెడు దుఃఖాన్ని మిగిల్చింది. దాసు తన భార్య, పిల్లల తోపాటు తన తమ్ముడు మోహన్‌కు సైతం దహన సంస్కారాలు నిర్వహించారు. ఒకే కుటుంబంలో ఇలా ఒక్కరే నలుగురికి తలకొరివి పెట్టిన ఘటన ఎప్పుడూ చూడలేదని స్థానికులు తెలిపారు.

- ముచ్చటైన కుటుంబాన్ని చిదిమేసిన తమ్ముడు
- విడాకులు ఇప్పించలేదని కక్ష
- అన్న భార్యను, పిల్లల్ని గొంతుకోసి హత్య
- బంగారు భవితకు బాటలు వేసుకుంటున్న తరుణంలో ఘటన
- కొన్న కారు, ఫ్లాటును భార్యాపిల్లలకు చూపించేలోపే ఘోరం
- కుమిలి కుమిలి రోదిస్తున్న గ్రామస్తులు
- అందరినీ కోల్పోయి ఏం చేయాలో దిక్కుతోచని స్థితిలో అన్న



దాసు కుటుంబ సభ్యులు (ఫైల్)

సాక్షి ప్రతినిధి, తిరుపతి: వెంకటగిరి నియోజకవర్గం, సైదాపురం మండలం, గంగాదేవిపల్లె నుంచి రెండేళ్ల క్రితం తిరుపతికి వచ్చి స్థిరనివాసం ఏర్పాటు చేసుకుని సంతోషంగా జీవనం సాగిద్దామని భావించిన దాసు కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. తిరుపతి పద్మావతీనగర్‌లో నివాసముంటున్న తిరిపి దాస్ సొంత తమ్ముడు అన్న భార్యను, ఇద్దరు కుమార్తెలను కత్తితో గొంతు కోసి తనూ ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన తెలిసిందే. సంచలనంగా మారిన ఈ ఘటన గంగాదేవిపల్లెలో విషాదం అలముకుంది.. వివాదాలకు దూరంగా ఉండే ఆ కుటుంబంలోని నలుగురి మృతదేహాలు ఒకేసారి గురువారం గ్రామానికి చేరుకోవడంతో స్థానికులు, బంధువులు కన్నీరుమున్నీరవుతున్నారు.

విడాకులు ఇప్పించలేదని కక్ష

గంగాదేవిపల్లెకి చెందిన గుడిమెట్ల పెంచలయ్య, రమణమ్మ దంపతులకు తిరిపి దాసు, మోహన్, శ్రీనివాసులు కుమారులు. దాసుకు సుమారు 15 ఏళ్ల క్రితం వివాహమైంది. ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. దాసు తిరుపతిలో ప్రైవేటు సంస్థలో ఉద్యోగం చేస్తున్నాడు. వృత్తిరీత్యా రెండేళ్ల క్రితం కుటుంబంతో తిరుపతికి చేరుకున్నాడు. దాసు పెద్ద కుమార్తె దేవిశ్రీ ఎనిమిదో తరగతి, చిన్న కుమార్తె నీరజ ఆరో తరగతి చదువుతున్నారు. తమ్ముడు మోహన్‌కి 2019లో వివాహం చేశాడు. మోహన్ చెన్నైలో ఓ కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్. శ్రీనివాసులుకి మానసిక పరిస్థితి బాగోలేదు. గ్రామంలోనే ఉంటున్నాడు. దాసే శ్రీనివాసులు బాగోగులు చూసుకుంటుంటాడు. మోహన్‌కు వివాహం అయిన కొంత కాలం నుంచి దంపతుల మధ్య తరచూ గొడవలు తలెత్తడం, దాసు వెళ్లి పరిష్కరించడం జరిగేవి. రెండేళ్ల క్రితం మోహన్ భార్య పుట్టింటికి వెళ్లిపోయింది. కొన్ని రోజుల తరువాత మోహన్ భార్య తల్లిదండ్రుల వద్దకు దాసు వెళ్లి మధ్యస్తం చేశాడు. ఆ సమయంలో మోహన్ అన్న దాసుపై చేయికూడా చేసుకున్నట్లు కుటుంబీకులు చెబుతున్నారు. ఆ తరువాత కొన్నాళ్లు కలిసి ఉన్నా తిరిగి ఇద్దరి మధ్య గొడవలు రావడంతో మోహన్ భార్య పుట్టింటికి వెళ్లిపోయింది. ఈ విషయంపై మోహన్ తరచూ అన్న దాసుతో గొడవపడ్డా సర్దిచెప్పేవాడు. చివరకు మోహన్ భార్యతో విడాకులు ఇప్పించమని ఒత్తిడి చేసేవాడని తెలిసింది. సాధారణంగా కుటుంబంలో గొడవలు జరగడం, సర్దుకుపోవడం సర్వసాధారణం. అలాగే జరుగుతుందని దాసు భావించాడు.



మృతులు సునీత



దేవిశ్రీ



నీరజ



మోహన్

వేడుకున్నా.. వదల్లేదు



మోహన్(ఫైల్)

రెండు రోజుల క్రితం చెన్నై నుంచి తిరుపతికి వచ్చిన మోహన్ తన అన్నతో కలిసి ఉంటున్నాడు. బుధవారం సాయంత్రం ప్రైవేటు స్కూల్లో చదువుతున్న అన్న కుమార్తెలను ఇంటికి తీసుకొచ్చాడు. అన్న దాసు నగరంలోకి వెళ్లడం చూసి మోహన్ వదిన సునీత, అన్న కుమార్తెలు దేవిశ్రీ, నీరజని హత మార్చేందుకు నిర్ణయించుకున్నాడు. విడాకులు ఇప్పించలేదనే కోపంతో కత్తితో దాడిచేయడంతో పిల్లలు బాబాయ్.. బాబాయ్ అని అరిచినట్లు చుట్టుపక్కల వాళ్లు చెబుతున్నారు. వదిన, పిల్లలు అని చూడకుండా కత్తితో గొంతు కోసి తను గదిలోకి వెళ్లి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకోవడంతో ఆ కుటుంబంలో అంతులేని విషాదం అలముకుంది.

కొత్త ఇంట్లోకి వెళ్లకుండానే..

రెండేళ్ల క్రితం కుటుంబంతో తిరుపతికి చేరుకున్న దాసు కొంత నగదును కూడబెట్టి ఫ్లాటు కొనుగోలు చేశాడు. రెండు రోజుల క్రితం కారు కూడా కొనుగోలు చేశాడు. అదే కారులో బుధవారం పిల్లలను ఎక్కించుకుని తిప్పాడు. త్వరలో గృహప్రవేశం చేసేందుకు ఏర్పాట్లు చేసుకున్నట్లు కుటుంబీకులు చెబుతున్నారు. అదేవిధంగా గ్రామంలో శ్రీనివాసులు ఉండేందుకు ప్రభుత్వ పథకం కింద పక్కాగృహం కూడా నిర్మించినట్లు చెబుతున్నారు. అద్దె బాధల నుంచి బయటపడి, సంతోషంగా కుటుంబంతో గడిపేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకుంటున్న తరుణంలో తమ్ముడి రూపంలో మృత్యువు భార్య, పిల్లలను కబళించింది. సొంత తమ్ముడే ఇలా చేస్తాడని ఊహించని దాసు ఘటనను చూసి కన్నీరు మున్నీరవుతున్నాడు. చెప్పుకోవడానికి కుటుంబంలో మానసిక స్థితి సరిగాలేని తమ్ముడుని తలుచుకుని భార్య, పిల్లలు, తమ్ముడు మృతదేహాలను చూసి విలపించడం స్థానికులను కలచివేసింది. ఈ ఘటన విషయంపై పోలీసులు అన్ని కోణాల్లో విచారణ చేపట్టారు. మృతదేహాలకు గురువారం రుయాలో పంచనామా నిర్వహించి.. అనంతరం స్వగ్రామం సైదాపురం మండలం గంగాదేవిపల్లెకు తరలించారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Education

DIRECT FINAL YEAR

Last Chance: 10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, BMLT, DMLT, B.Tech, Diploma, MA, M.Com, M.Sc, MBA, MCA Regular/lateral entry 9381287629

SINGLE SITTING

SINGLE SITTING : 10th, 12th, B.A, B.Com., B.Sc., M.A., M.Com., M.Sc., MBA, BBA, BCA, B.Tech., D.Ed., B.Ed., Agriculture, Pharmacy, Nursing (For Dropouts / Back Logs) from recognised Universities, Exams in August. ✆ : 73383 76874.

Real Estate

తిరుపతి ప్రతి ఏరియాలో మీకు ఓపెన్ ప్లాట్స్, ల్యాండ్స్ కమర్షియల్ ప్లాట్స్ లీసీ ఇవ్వబడును. & మీప్లాట్స్ అమ్మించబడును, తొండవాడ, చెర్లోపల్లి, తనపల్లి, తిరుచానూరు, ఎయిర్‌పోర్టు, 8179668059.

PLOT FOR SALE

భవిష్యత్తులో అత్యధిక ధరలు పెరిగే Plots 1) తిరుపతి అన్నమయ్య సర్కిల్ నుండి కేవలం 5 K.M లో CPR & విష్ణుప్రియ విల్లాలు, ఢిల్లీ పబ్లిక్ & అకార్డ్ కార్పొరేట్ స్కూల్స్, Medjee & శ్రీ చైతన్య కాలేజీలు దాటగానే C.రామాపురం వద్ద 100 Feets మెయిన్ రోడ్డుకు అనుకున్న జైన్ టెంపుల్ పక్కన & వెనుక Phase-2 & 2) తిరుపతి నుండి 3 K.M లో Taj 5 Star హోటల్ దాటగానే తనపల్లిలో 3) తిరుచానూరు 6 లైన్స్ హైవేకు అనుకున్న యోగానంద ఇంజినీరింగ్ కాలేజీ ప్రక్కన Plotsఅమ్మబడును. ✆ 9010022254.

BUSINESS SERVICE

GOLD FINANCE

బంగారం బ్యాంకులలో, ఇతర సంస్థలలో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. స్పాట్ క్యాష్. సంప్ర॥ ✆ 99516 88858

TOURS & TRAVELS

కార్తీక పౌర్ణమి సందర్భముగా కాశీయాత్ర 12-11-2024, 16రో॥ నైమిశారణ్యం, అయోధ్య, అలహాబాద్, కాశీలో 9రో॥, 3రో॥ నిద్ర సౌకర్యం కలదు. టి॥ఒక్కొంటికి 25k, 15k, S.T. ట్రావెల్స్. 9885853240, 8686055766

Wanted

తిరుపతిలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. డ్యూటీ: 12 గం.లు, జీతం: 12,500, PF + ESI కలవు. సంప్ర: 9704714488, 8125223207.

ప్రముఖ విద్యా సంస్థకు అనుభవం వాక్ చాతుర్యం కలిగిన లేడీ కౌన్సిలర్స్ 25 సం. నుండి 35 సం. మధ్య వయస్సు కలిగి ఏదైనా డిగ్రీ చదివిన వారు కావలెను. సంప్ర: 9032030124

తిరుపతిలోని ఒక లాడ్జిలో పనిచేయుటకు రూంబాయ్స్ వెంటనే కావలెను. మంచి జీతం + భోజనం + వసతి సంప్ర: 9052072006, 8019518646

ప్రముఖ సెక్యూరిటీ ఏజెన్సీ తరపున సూళ్ళూరుపేట పరిధిలో పనిచేయుటకు అనుభవం కల్గిన ఫీల్డ్ ఆఫీసర్స్ (జీ: 20,000) & ASO లు (జీ:14,500) కావలెను. PF, ESI రూమ్ మరియు భోజన సదుపాయం కలదు. ✆ 76808 48899.

వైభవ్ హోటల్, రేణిగుంట నందు పని చేయుటకు క్యాషియర్, లాడ్జిమేనేజర్, రూమ్ బాయ్స్, వెయిటర్స్ కావలెను. సంప్రదించండి సెల్: 9182282880.

దాగుం లలితమ్మ భాస్కరరావు మెమోరియల్ ట్రస్ట్‌వారు పెళ్లకూరు, శ్రీకాళహస్తి, వెంకటగిరిలలో నిర్వహిస్తున్న ఉచిత శిక్షణ కొరకు మగ్గం వర్కులు మరియు బ్యూటీషియన్ కోర్సులకు అనుభవము కలిగిన శిక్షకులు కావలెను. ✆ 6302451781

సెక్యూరిటీ గార్డ్స్, ASO కావలెను. రేణిగుంట & ఓల్డ్ పాపానాయుడుపేట రోడ్డు దగ్గర పని చేయుటకు 12గం॥ డ్యూటీ. 50సం॥లోపు, మగవారు కావలెను.ఇంటర్/డిగ్రీ.జీ.17,670. 7288004466.

MSME ప్రాజెక్ట్ నందు వర్క్‌చేయడానికి ఫీల్డ్ ఆఫీసర్స్ అర్జెంటుగా కావలెను. జీతం: 15,000/-+TA, DA 4,000/-. Qly: Degree. సం.ప్ర: 9030518502.

ప్రముఖ కంపెనీలో వర్క్ ఫ్రం హోం వర్క్ చేయుటకు స్త్రీ/పు కావలెను. జీతం 15-28 వేలు. కాల్/ వాట్సాప్ చేయగలరు. సంప్ర. సెల్ : 95026 15217

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారులు చేసే క్లెయిమ్ లతో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

వాలుగళ్లైన ప్రకటనకు రూ. 375/- ప్రతి ప్రకటనపై అదనపు లైనుకు రూ.:90/- G.S.T 5% అదనం

CONTACT : 9440166091, 9951602970

శ్మశాన స్థలం ఆక్రమణపై ధర్నా



తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న కాలనీవాసులు

పుత్తూరు: పుత్తూరు మండలం తడుకు పంచాయతీలోని మజ్జిగ గుంట ఎస్టీ కాలనీ శ్మశాన స్థలాన్ని కబ్జాదారుల నుంచి పరిరక్షించాలని కోరుతూ గ్రామస్తులు గురువారం తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. గ్రామస్తులు మాట్లాడుతూ, పలు పోరాటాల ఫలితంగా 2018లో తడుకు గ్రామ లెక్క దాఖల సర్వే నంబర్ 169/2-ఎలో 50 సెంట్ల భూమిని మజ్జిగగుంట శ్మశానానికి ప్రభుత్వం కేటాయించిందన్నారు. ఈనెల 24న కొందరు గుర్తు తెలియని వ్యక్తులు శ్మశాన స్థలాన్ని జేసీబీతో చదును చేశారని తెలిపారు. కబ్జాదారులను గుర్తించి కఠినంగా శిక్షించి, ఆక్రమణల నుంచి శ్మశాన స్థలానికి విముక్తి కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం వినతిపత్రాన్ని తహసీల్దారుకు అందజేశారు.

స్కూల్ గేమ్స్ సెక్రటరీల నియామకానికి ఆదేశం

చిత్తూరు కలెక్టరేట్ : జిల్లా స్కూల్ గేమ్స్ అసోసియేషన్లకు సెక్రటరీలను నియమించాలని రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ విజయరామరాజు గురువారం డీఈఓలకు ఉత్తర్వులు జారీచేశారు. ఆ ఉత్తర్వుల మేరకు.. పాఠశాల స్థాయి ఆటల పోటీలు సెప్టెంబర్ నుంచి ప్రారంభం కాబోతాయన్నారు. ఆలోపు జిల్లా స్కూల్ గేమ్స్ సెక్రటరీ నియామకాలు నిబంధనల ప్రకారం పూర్తి చేయాలన్నారు. అండర్-14, అండర్-17 కేటగిరీల కోసం ఎస్‌ఏ పీఈ/పీఈటీలు, అండర్-19 కేటగిరీ కోసం ఫిజికల్ ఎడ్యుకేషన్‌లో జూనియర్ లెక్చరర్లు ఉండాలన్నారు. చిత్తూరు జిల్లాలో మహిళా ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లను నామినేటెడ్ చేయడానికి ఉత్తర్వుల్లో పేర్కొన్న సూచనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. ప్రస్తుతం నియమించబోయే స్కూల్ గేమ్స్ సెక్రటరీల పదవీకాలం 2025-26 వరకు ఉంటుందన్నారు. 2023-24లో నియమితులైన వారిని 2024-25 వరకు కొనసాగించవచ్చన్నారు.

మీ ఆప్తుల అంత్యక్రియలు, నిర్యాణం సమాచారం వర్ధంతి, జయంతిల నివాళులు ప్రకటనల కోసం సంప్రదించండి.

మీ ఉన్నతికై శ్రమించిన ఆత్మీయుల జ్ఞాపకాలు, నివాళులు బంధుమిత్రులకు మరియు శ్రేయోభిలాషులకు సమాచారం తెలియజేసే అవకాశం.

సాక్షి దినపత్రికలో అంతిమయాత్ర, శ్రద్ధాంజలి, వర్ధంతి, జ్ఞాపకార్థకూటిక తదితర ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో వున్నారు.

ఈ తరహా ప్రకటనలపై డిస్కౌంట్ కూడా కలదు

SAKSHI ✆ 99122 20586, 97054 44179

Mail id: tptadvtsakshi@gmail.com

మళ్లీ తగ్గిన టమాట ధరలు

వి.కోట: నెల రోజులుగా ఆశాజనకంగా ఉన్న టమాట ధరలు ఒక్కసారిగా తగ్గుముఖం పట్టడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. గత వారం 16 కేజీల టమాట క్రేట్ మొదటి రకం బాక్స్ ధర రూ.1,000 నుంచి రూ.1,100 రూపాయల వరకు పలకగా, రెండవ రకం బాక్స్ రూ.600 నుంచి 700, మూడవ రకం రూ.300 నుంచి 450 వరకు పలికింది. దీంతో రైతులకు కొంత ఊరట లభించింది. అయితే రెండు రోజుల నుంచి టమాట ధరలు తగ్గుముఖం పట్టాయి. గురువారం వి.కోట మార్కెట్‌లో 16 కేజీల మొదటి రకం బాక్స్ ధర రూ.400 నుంచి 450 వరకు, రెండవ రకం రూ.150 నుంచి 200, మూడవ రకం రూ.50 నుంచి రూ.100 వరకు పలికాయని వ్యాపారస్తులు తెలిపారు. సాధారణంగా వి.కోట మూడు రాష్ట్రాల కూడలిలో ఉండడంతో ఇక్కడి మార్కెట్‌కు రైతులు రావడంతో పాటు, ఇతర రాష్ట్రాల నుంచి వ్యాపారస్తులు అధిక సంఖ్యలో వచ్చి టమాటాలను కొనుగోలు చేస్తుంటారు. రెండు రోజులుగా అనంతపురం, మైసూర్, ఉడుములపేట, కోలార్, కలికిరి, మొలకలచెరువు, తమిళనాడు మార్కెట్లకు టమాట అధికంగా రావడం, డిమాండ్ కన్నా సప్లయ్ ఎక్కువగా ఉండడంతో ఇక్కడ టమాట ధరల తగ్గుదలకు కారణమైందని మండీల యాజమానులు, వ్యాపారస్తులు చెప్పారు.

అక్రమ ఆస్పత్రులకు ఆపరేషన్

- జిల్లావైద్య ఆరోగ్యశాఖ అధికారుల దాడులు
- ప్రత్యేక బృందంతో ప్రైవేటు ఆస్పత్రుల్లో తనిఖీలు
- అనుమతి పొందకుండా ఆస్పత్రుల నిర్వహణ
- ఇప్పటివరకు 8 ఆస్పత్రులను గుర్తించిన వైనం
- శాఖాపరంగా చర్యలకు అధికారులకు నివేదిక?

సాక్షి ఎఫెక్ట్..

చిత్తూరు రూరల్ (కాణిపాకం): అనుమతులు, గుర్తింపు లేకుండా నిర్వహిస్తున్న ఆస్పత్రులపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు కొరడా ఝళిపించారు. ఈ నెల 12న సాక్షి దినపత్రికలో 'అంతు చిక్కని రోగాలు..అడ్రస్ లేని ఆస్పత్రులు' శీర్షికతో ప్రచురించిన కథనంపై రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు స్పందించారు. వైద్యాధికారులు నిరంజన్, అనిల్, శిరీషతో ప్రత్యేక బృందం ఏర్పాటు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న ఆస్పత్రులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈమేరకు వారు చిత్తూరు జిల్లా కేంద్రం నుంచే తనిఖీలకు శ్రీకారం చుట్టారు. బుధవారం 15 ప్రైవేటు ఆస్పత్రులను తనిఖీ చేస్తే అందులో 8 ఆస్పత్రులు అనుమతి లేకుండా నిర్వహిస్తున్నట్టు గుర్తించారు. గురువారం యాదమరిలోని పలు క్లినిక్స్‌ను తనిఖీ చేశారు. అయితే వీటిపై శాఖాపరంగా చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులకు నివేదిక ఇవ్వనున్నట్టు సమాచారం. మరోవైపు దాడులతో మరికొన్ని ఆస్పత్రుల అక్రమ బాగోతాలు బయటపడొచ్చని అధికారులు చెప్పారు. మొత్తానికి ఈ దాడులతో రిజిస్ట్రేషన్ లేకుండా, నిబంధనలను ఉల్లంఘించి నిర్వహిస్తున్న ఆస్పత్రుల నిర్వాహకులకు ఆందోళన మొదలైంది.

మార్చ్‌ఫాస్ట్‌కు విద్యార్థులను పంపండి

చిత్తూరు కలెక్టరేట్ : రాష్ట్ర స్థాయిలో ఆగస్టు 15న నిర్వహించే స్వాతంత్ర్య దినోత్సవంలో మార్చ్‌ఫాస్ట్‌కు జిల్లా నుంచి విద్యార్థులను పంపాలని రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ విజయరామరాజు ఉత్తర్వులు జారీచేశారు. మార్చ్‌ఫాస్ట్‌కు రాష్ట్ర స్థాయిలో విద్యార్థులకు ముందస్తు శిక్షణ ఇవ్వనున్నామని, దీనికి ప్రతి జిల్లా నుంచి స్కౌట్స్ అండ్ గైడ్స్, గైడ్ టీచర్లను పంపాలని ఉత్తర్వుల్లో డీఈఓను ఆదేశించారు. ఆగస్టు 1 నుంచి 14వ తేదీ వరకు శిక్షణ ఇస్తారన్నారు.

ప్రతి 'కుప్పం' అర్జీకి పరిష్కారం

- డీఆర్‌ఓ పుల్లయ్య ఆదేశం



సమీక్షకు హాజరైన అధికారులు

చిత్తూరు కలెక్టరేట్ : జిల్లా పర్యటనకు ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వచ్చినప్పుడు ప్రజలు అందజేసిన ప్రతి అర్జీని క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని డీఆర్‌ఓ పుల్లయ్య ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో సీఎం కుప్పం పర్యటనలో నమోదైన అర్జీల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు. అర్జీదారుల సమక్షంలో అర్జీలను పరిశీలించి పరిష్కారం చూపాలన్నారు. ఈ విషయంలో అన్ని శాఖల అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలన్నారు. అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. డ్వామా పీడీ రాజశేఖర్ మాట్లాడుతూ, అర్జీని పరిష్కరించిన తర్వాత విధిగా ఎండార్స్‌మెంట్ ఇవ్వాలన్నారు. ఇప్పటి వరకు పరిష్కరించిన అర్జీలకు సంబంధించిన వివరాలను 12 కాలమ్స్‌తో కూడిన నివేదికలో నమోదు చేసి పంపాలన్నారు. సమావేశంలో ఏఎస్పీ అరిపుల్లా, జెడ్పీ సీఈఓ గ్లోరియా, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సాక్షి ఉద్యోగ అవకాశాలు ప్రతి మంగళ, శుక్రవారములలో

WANTED LECTURERS

SRI SAI JYOTHI Jr.COLLEGE, PUTTUR

Mathematics, Physics, Chemistry, English

Salaries: (15K to 20K) (Postgraduates)

Those who have Completed B.Tech, B.Sc., B.Com., Bio-Chemistry Micro-Biology, Salary: (10K to 15K)

Cont: 9490486755, 9393734555, 9491817807

WANTED STAFF

తిరుపతి నందలి ప్రముఖ కార్పొరేట్ ఫెర్టిలిటీ సెంటర్ నందు పనిచేయుటకు ఈ క్రింది అనుభవం గల సిబ్బంది అర్జెంటుగా కావలెను.

- అసిస్టెంట్లు
- ఫార్మసిస్టులు
- కౌన్సిలర్లు
- స్టాఫ్‌నర్సులు
- ల్యాబ్ టెక్నీషియన్లు
- ఫ్లోర్ మేనేజర్లు
- మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్‌లు
- ఆఫీస్ బాయ్స్
- ఫెసిలిటీ మేనేజర్
- ఆపరేషన్ థియేటర్ టెక్నీషియన్

వివరములకు సంప్రదించవలసిన నెంబరు

9177050209 (ఉ.10గం॥ల నుండి సా.6గం॥ల మధ్య)